నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల
ఆదివారం 9 జూన్ 2024 9 పేజీలు




## మల్లుపల్లెల్లో నాసిరకంగా
# లోతువాగు కట్ట మరమ్మత్తులు..



సూర్య గంభీరావుపేట

- తూతూ మంత్రంగా చేసి చేతులు దులుపుకున్న కాంట్రాక్టర్.
- దాదాపు రూ.20 లక్షల నిధులు మంజూరు..
- మల్లుపల్లె లోతు వాగు దుస్థితి..
- చోద్యం చూస్తున్న అధికారులు..

2 లో..

## గ్రూప్ 1 ప్రిలిమినరీ
# పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

- కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా



సూర్య జగిత్యాల

ఈ నెల 9 న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా , కమీషన్ నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్, పరిశీలకులు జిల్లాలో 22 కేంద్రాల్లో 7692 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష హాలులోకి ఉదయం 9.00 గంటలకు నిశిత పరిశీలన చేస్తూ కేంద్రం లోకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటలకు మెయిన్ ద్వారం మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను బయో మెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏ ఒక్క పొరపాటుకు తావివ్వకుండా ఏర్పాట్లు చేశామని తెలిపారు.పరీక్ష నిర్వహణకు 386 ఇన్విజిలేటర్లు , 22 చీఫ్ సూపరింటెండెంట్, 22 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 5 ఫ్లై ఇంగ్ స్వాడ్ 5 టీమ్స్, 77 మంది బయో మెట్రిక్ ఆఫీసర్లు, 4 రూట్ అధికారులు, 119 మంది ఐడెంటిఫికేషన్ అధికారులు, 154 మంది పోలీసు సిబ్బందిని నియమించడం జరిగిందని, వారికి కేటాయించిన విధులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నియమ నిబంధనల మేరకు (మిగతా 2లో)

## రైతులకు తప్పని..
# "సాగు" తిప్పలు..!

- ఖరారు కానీ వార్షిక రుణ ప్రణాళిక..?
- ప్రభుత్వ పెట్టుబడి సాయం కోసం ఎదురుచూపులు





సూర్య కాల్వ శ్రీరాంపూర్

పది రోజులుగా అడపాదడపా కురుస్తున్న వర్షాలకు రైతులు తమ దుక్కులు దున్ని పంటల సాగు కోసం సిద్ధం చేసుకుంటున్నారు. విత్తనాల కొనుగోలుకు బ్యాంకు రుణాల కోసం ఎదురుచూస్తున్నారు. కొద్దిమంది రైతులు విత్తనాలకు ఇతర వ్యవసాయ అవసరాల నిమిత్తం వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. తొందరలో బ్యాంకు రుణాలు అందించి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

2 లో..

# డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఎదుచూపులు...

- డబుల్ బెడ్ రూంలను సందర్శించిన ఎమ్మెల్యే....

సూర్య-పెద్దపల్లి టౌన్

డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎదుచూపులు అని సూర్య పత్రిక ప్రచురించిన కథనానికి(మిగతా 2లో)

సూర్య ఎఫెక్ట్



# అధిక లోడుతో బూడిద అక్రమ రవాణా

- లారీలను అడ్డుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి
- మంత్రి పొన్నం అండతోనే అధికలోడు లారీల రవాణా
- మంత్రి పొన్నంను భర్తరఫ్ చేయాలి

సూర్య, హుజూరాబాద్

ఎన్.టి.పి.సి లోని ఫ్లై యాష్ (బూడిద) ను జాతీయ రహదారి పనుల కోసం ఖమ్మంకు ప్రతిరోజు నిబంధనలకు విరుద్ధంగా అధిక లోడులతో లారీలు తరలి వెళ్తున్నాయని, దీనికి రవాణా (మిగతా 2లో)



# మల్లుపల్లెలో...నాసిరకంగా లోతువాగు కట్ట మరమ్మతులు..

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం మల్లు పల్లె గ్రామం నుండి సింగసముద్రంలోకి వెళ్లే లోతు వాగు వర్షాకాలంలో వర్షపు నీరు ఎక్కువ ప్రభావంగా రావడంతో కట్ట ఇరుకుగా ఉండడం వలన కట్ట తెగి పంట పొలాల్లో చాలా ఎకరాల మేర ఇసుక మేటలు పెట్టి ప్రతి సంవత్సరం రైతులు నష్టపోతూనే ఉన్నారు. గతేడాది అధిక వర్షాలతో కట్ట తెగి పంట పొలాలు మునిగిపోయి రైతులు తీవ్రంగా నష్టపోయారు. గత ప్రభుత్వం స్పందించి దాదాపు రూపాయలు 20 లక్షల అంచనా వ్యయంతో కట్టకు మరమ్మతులకు నిధులు మంజూరు చేసింది. టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పనులను నాసిరకంగా చేశాడని రైతులు ఆరోపిస్తున్నారు. కట్టకు ఇరువైపులా రాయితో కట్టకు రాతికట్టడం భూమి లోపలి నుండి కాకుండా మీద నుండి కట్టాడని, వాగులో ఇసుక లోతు తీయకుండా ఇసుక మీద మట్టి పోసి పనులను నాసిరకంగా చేసి పనులను పూర్తి చేయకుండానే కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడని రైతులు వాపోతున్నారు. వర్షాకాలం సమీపిస్తుండడంతో మళ్లీ కట్టెతెగే ప్రమాధం ఉన్నందున రైతులు సొంత ఖర్చులతో ట్రాక్టర్ల సహాయంతో మట్టిని తీసుకువచ్చి కట్టకుపోస్తున్నారు. సదరు కాంట్రాక్టర్ కట్టకు మరమ్మతులు సరిగా చేయకపోవడంతో మాకు తిప్పలు తప్పడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు.

**- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం...**



ప్రతి వర్షాకాలం మల్లుపల్లె లోతు వాగు కట్ట తెగి రైతుల పంట పొలాలు మునిగి రైతులు తీవ్రంగా నష్టపోతున్నాము.లోతు వాగు కట్ట మరమ్మతుల కోసం టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టరు పనులను నాసిరకంగా చేయడంతో మళ్లీ కట్ట తెగుతుందేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు.పనులు పూర్తి చేయకుండానే కాంట్రాక్టర్ చేతులు దులుపుకున్నాడు. ఉన్నతాధికారులు స్పందించి కట్టకు అసంపూర్తిగా మిగిలిన మరమ్మతులు చేస్తే రైతులకు నష్టం వాటిల్లకుండా ఉంటుంది.

**-గడ్డి హరీష్,రైతు మల్లుపల్లె**

# రైతులకు తప్పని.."సాగు" తిప్పలు..!

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

గతేడాది వరి, మొక్కజొన్న పంటలు గాలివానలకు నేలమట్టం కావడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. అప్పులే తప్ప పైస ఆదాయం రాలేదు.. వర్షాలు లేక సాగునీరు అందక యాసంగి పంటలు సైతం దెబ్బతిన్నాయి. వివిధ ప్రాంతాల్లో పొలాలు బీల్లుగా మారాయి. సాగు చేసిన పంటలు ఎండిపోవడంతో పశువులను మేపారు. దెబ్బ మీద దెబ్బ అన్నట్లుగా రెండేళ్లుగా రైతులను కరువు, అప్పుల బాధలు వెంటాడుతున్నాయి. ఈసారి వానలు సమృద్ధిగా కురుస్తాయని వాతావరణ శాఖ అంచనాలతో, ప్రభుత్వ మద్దతు ధర దక్కుతుందేమోనని గంపెడాశతో రైతులు పంటల సాగుకు పూనుకుంటున్నారు. ప్రభుత్వం ఇచ్చే పెట్టుబడి సాయం కోసం చూస్తున్నారు. జిల్లాలో రైతులు సుమారు 2,01,408 ఎకరాలు వరి పంట, 62,750 ఎకరాలు పత్తి,10,357 ఎకరాలు మొక్కజొన్న,9456 ఎకరాలు మిరప, 927 ఎకరాలు కంది,185 ఎకరాల్లో వేరుశనగ తదితర పంటల సాగు కోసం ప్రభుత్వ బ్యాంకు రుణాల కోసం గంపెడాశతో రైతులు ఎదురుచూస్తున్నారు.



**రైతులు తొందరపడి నష్టపోవద్దు.**

పెద్దపల్లి జిల్లాలోని కాల్వ శ్రీరాంపూర్, ఓదెల ,ఎలిగేడు, ముత్తారం, జూలపల్లి తదితర మండలాల్లో రైతులు తొందరపడి పొడి దుక్కుల్లోనే విత్తనాలు నాటుతున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఉష్ణోగ్రతలు నమోదు అవుతుండడంతో మొలకలు రాకుండానే ఎండిపోయే ప్రమాదం ఉంది. ఎకరాకు రెండు ప్యాకెట్ల చొప్పున వేల రూపాయలు వెచ్చించి నాటిన విత్తనాలు వృధా అవుతున్నాయి. అదును లోనే విత్తనాలు నాటాలని వ్యవసాయ శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు పదేపదే చెబుతున్న వినకుండా రైతులు నష్టపోతున్నారు. ఇప్పుడు మళ్లీ విత్తనాలు నాటాలంటే అదనపు భారము తప్పడం లేదు. రైతులు ప్రతి ఏడాది తొందరపడి విత్తనాలు నాటడం ఆ తర్వాత మేఘాల వైపు చూడడం, చివరికి నష్టపోవడం పరిపాటిగా మారింది. పూర్తిస్థాయిలో వర్షాలు కురిసినప్పుడే విత్తనాలు నాటాలని వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు.

**ఖరారు గాని రుణ ప్రణాళిక.**

ప్రతి ఏడాది మే నెలలోనే జిల్లా వార్షిక రుణ ప్రణాళిక ఖరారు అవుతుంది. వ్యవసాయ రంగానికి బ్యాంకులు ఎంత మేర రుణాలు ఇస్తాయో తెలుస్తుంది. దీని ప్రకారం బ్యాంకులు అన్నదాతలకు పంట రుణాలను అందజేస్తాయి. ఈ ఏడాది ఎన్నికల నేపథ్యంలో గత ఆరవ తేదీ వరకు ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జిల్లాలో వార్షిక రుణ ప్రణాళికను అధికారులు తయారు చేయలేదు. అయితే రాష్ట్రస్థాయిలో బ్యాంకుల సమావేశం నిర్వహించినట్లు తెలిసింది. త్వరలోనే జిల్లాస్థాయిలో సమావేశాలు నిర్వహించి వార్షిక రుణ ప్రణాళిక సిద్ధం చేసే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ నెల మూడో వారంలో ఖరారు చేసే అవకాశం ఉంది. వార్షిక రుణ ప్రణాళిక ఎప్పుడు సిద్ధమవుతుందోనని రైతులు బ్యాంకు రుణాల కోసం ఎదురుచూస్తున్నారు.

# అధిక లోడుతో బూడిద అక్రమ రవాణా

(మొదటి పేజి తరువాయి)

శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అండదండలు ఉన్నాయని హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. శనివారం హుజురాబాద్ పట్టణ శివారులోని కాకతీయ కెనాల్ వద్ద ఎన్.టి.పి.సి నుండి ఫ్లై యాష్ ను తీసుకెళ్తున్న లారీలను ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి అడ్డుకున్నారు. లారీలను కాంట వేయించగా ఒక లారీ 73 టన్నులు, మరొక లారీ 76 టన్నుల బరువు తేలింది. దీనిని వెంటనే ఆర్డీవో అధికారులకు ఆయన అప్పచెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాటాడుతూ ఎన్.టి.పి.సి లో అధికంగా ఉన్న ఫ్లై యాష్ ను జాతీయ రహదారి కోసం ఉచితంగా అందజేస్తుందని, కాగా జాతీయ రహదారి పనుల కోసం ఒక లారీలో 32 టన్నులను తీసుకొని వెళ్లడానికి అనుమతి ఉందని, అయితే నిబంధనలకు విరుద్ధంగా ఎన్.టి.పి.సి లోని ఫ్లై యాష్ ను 70 నుండి 100 టన్నుల లారీ లలో తీసుకొని ప్రతి రోజు వెళ్తున్నాయని అన్నారు. అధిక లోడ్లతో లారీలు బూడిదను తీసుకెళ్తుండడం వల్ల రోడ్లు పాడవడమే కాకుండా అనేక రోడ్డు ప్రమాదాలకు దారితీస్తున్నాయని అన్నారు. ఇటీవల హుజురాబాద్ లో ఒక యువకుడు సైతం రోడ్డుపై ఉన్న బూడిద వల్ల జారి పడిపోయి ప్రాణాలు కోల్పోయాడని అన్నారు. నిబంధనల మేరకు కాకుండా లారీలలో 70 నుండి 100 టన్నుల పై యాష్ ను లారీలలో తరలిస్తూ అధికంగా తరలి స్తున్న బూడిద డబ్బులను మంత్రి పొన్నం ప్రభాకర్ కు అందజేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రతిరోజు 200 లారీలు తరలిపోతున్నాయని దీనివల్ల రోజుకు 50 లక్షల రూపా యలు మంత్రి పొన్నం ప్రభాకర్ కు సదరు కాంట్రా క్టర్ అందజేస్తున్నాడని అన్నారు. అందు వల్లనే రోడ్లు పాడవుతున్న, అధిక లోడుతో వెళ్లే లారీలను ఆర్టీవోలు అడ్డగించడం లేదని ఆయన అన్నారు. ఇటీవల హుజురాబాద్ ప్రాంతంలో 13 ఫ్లై యాష్ అధిక లోడుతో లారీలు వెళుతుండగా డిటిసి కరీంనగర్ కి ఫిర్యాదు చేసినప్పటికీ వాటిని హుజురాబాద్ లో ఆపి రెండు మాత్రమే సీజ్ చేసి మిగతావి డ్రైవర్లు లేరనే సాకుతో పంపించి వేశారని, దీని అంతటికి కారణం మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ అండదండలతో ఈ అక్రమ దందా కొనసాగుతుందని, వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి ఆయనను మంత్రివర్గం నుండి భర్తరఫ్ చేయాలని కౌశిక్ రెడ్డి డిమాండ్ చేశారు. పెద్దపల్లి నుండి కరీంనగర్, హుజురాబాద్, వరంగల్, ఖమ్మం వరకు ఉన్న



ఆర్టీవో లను, డిటిసి లను తన అధికారంతో వాటిని ఆపకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ చూస్తూ కోట్లాది రూపాయలు సంపాదిస్తున్నారని అన్నారు. 100 కోట్ల స్కామ్ బాధ్యుడైన మంత్రి పొన్నం ప్రభాకర్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమగ్ర విచారణ జరిపిస్తే నిజనిజాలు బయటికి వస్తాయని ఆయన అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ఫోన్ కాల్ లిస్టును, ఆర్టీవో, డిటిఓ ల కాల్ లిస్టులను పరిశీలిస్తే బాగోతం బయటపడుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్కాముల ప్రభుత్వమని దీంతో తేటతెల్లమైందని అన్నారు. ఇప్పటికైనా నిబంధనలకు విరుద్ధంగా తరలిస్తున్న విషయంపై సమగ్ర దర్యాప్తు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి కి కౌశిక్ రెడ్డి ఫోన్ ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ముత్యం రాజు, కుమారస్వామి, తిరుమల్ రెడ్డి, రమాదేవి, సుశీల, హుజు రాబాద్ సింగిల్ విండో చైర్మన్ ఎడవెల్లి కొండల్ రెడ్డి, నాయకులు గందె శ్రీనివాస్, ఇరుమల్ల సురేందర్ రెడ్డి, మొలుగురి పూర్ణచందర్, చింత శ్రీనివాస్, కొండ్ర నరేష్, ఎండి. ఇమ్రాన్, జమ్మికుంట చైర్మన్ రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

(మొదటి పేజి తరువాయి)

నిర్వహించదం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు చేయదగినవి, చేయకూడనివి అంశాల బ్యానర్లు ప్రతీ కేంద్రంలో ఏర్పాటుచేయదం జరిగాయని తెలిపారు. విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు పంపిణీ చేశామని తెలిపారు. కమీషన్ నిబంధనలో పేర్కొన్న గాడ్జెస్ లను కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. అభ్యర్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల సౌకర్యం కోసం ముందస్తు సమయానికి బస్సు లు నడిచేవిదంగా ఏర్పాట్లు ఆర్టీసీ చేస్తుందని, పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో మెడికల్ టీమ్ లు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు తదితర సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్ణీత సమయాల్లో క్వశ్చన్ పేపర్, ఓ.ఎం.ఆర్. షీట్లు పంపిణీ చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి ఏ వాహనాలను అనుమతించకూడదని, బయట పార్కింగ్ చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 విధించడం, పోలీసులతో బందోబస్తు ఏర్పాటుచేయడం జరుగిందని తెలిపారు. సెల్ ఫోన్స్, గాడ్జెస్ అనుమతించబోమని తెలిపారు. అభ్యర్థులు ఈ విషయాన్ని గమనించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పరీక్షల నిర్వహణకు నోడల్ అధికారిగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దివాకర, పోలీసు నోడల్ అధికారిగా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ లను నియమించామని కలెక్టర్ తెలిపారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కోసం ఎదుచూపులు...

(మొదటి పేజి తరువాయి)

స్పందన లభించింది. పెద్దపల్లి పట్టణంలోని హనుమంతుడు పేట రోడ్డు మార్గంలో చందపల్లి ప్రాంతాల్లో నిర్మించి ఉన్న పలు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను సందర్శించి అర్హులైన నిరుపేద కుటుంబాలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలని అనే ఉద్దేశంతో డబుల్ బెడ్ రూం ఇండ్లను పరిశీలించడంతో ఆ ప్రాంతంలో త్రాగునీటి మరియు కరెంటు మరియు డ్రైనేజీ మరియు రోడ్డు లాంటి ప్రధాన సమస్యలు ఉండడంతో సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే త్రాగునీటి, డ్రైనేజీ,కరెంటు, రోడ్డు మరియు ఇతర సమస్యలు లేకుండా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది. అతి తొందరలోనే పూర్తి స్థాయిలో పనులు అన్నీ పూర్తి చేసి అర్హులైన పేద కుటుంబాలకు ఇండ్లు ఇవ్వడం జరుగుతుందన్నారు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, విద్యుత్ అధికారులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల , ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి

**- జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో పనిచేసే గిరిజన ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ అన్నారు. భూపాలపల్లి డివిజన్ లో యాజమాన్యంతో గిరిజన ఉద్యోగుల సమస్యలపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఉద్యోగుల సమస్యలను క్షుణ్ణంగా విని సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ఆదేశించారు. అనంతరం జాతీయ షెడ్యూల్డ్ తెగల కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ ను గిరిజన ఉద్యోగులు అందరు కలిసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మరియు ఏఐఎస్ టిఈఏ జాతీయ ఉపాధ్యక్షుడు గోళ్ళ రమేష్, సింగరేణి గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మరియు ఏఐఎస్ టిఈఏ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు భానోత్ కర్ణ నాయక్, భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ హ్యాబిబ్ హుస్సేన్, అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జాతీయ అధ్యక్షుడు పీవీ రమణ, భూపాలపల్లి ఏరియా సంఘం నాయకులు భూక్యా గణేష్, అజ్మీర శంకర్, అజ్మీర మోతిలాల్, దేవా, బానోత్ రమేష్, మోతిలాల్, భానోత్ వీరన్న, రామారావు, చిన్న శంకర్, కళ్యాణ్, ధరావత్ వీరు, బలరాం, కేతావత్ రూప్ సింగ్, మోహన్, హేమ, తదితరులు పాల్గొన్నారు.



# పొన్నంపై నిరాధార ఆరోపణలు

**సూర్య, జమ్మికుంట**



ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్.టి.పి.సి నుండి వస్తున్న బూడిద లారీలను హుజురాబాద్ లో ఆపి 32 టన్నుల కంటే అధిక లోడ్ చేసి నడుపుతున్నారని, మంత్రి పొన్నం ప్రభాకర్ కి ముడుపులు అందుతున్నాయని నిరాధార ఆరోపణలు చేస్తున్నాడని కాంగ్రెస్ నాయకుడు, ఇల్లంతకుంట ఆలయ మాజీ చైర్మన్ దేశిని కోటి విమర్శించారు. ఈ బూడిద లారీలు, ఇసుక లారీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నడుస్తున్నాయా, గతంలో కూడా నడిచాయా ఒకసారి ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో మానేరు వాగు నుండి ఇసుకను ఇష్టానుసారంగా అధిక లోడులతో తీసుకెళ్లారని, అప్పుడు ఈ ప్రాంతంలోని వావిలాల, తనుగుల, గంగ్రపల్లి, శాయంపేట, ధర్మారం, కొత్తపల్లితో పాటు హుజురాబాద్ నియోజకవర్గం రోడ్లు మొత్తం ధ్వంసం అయ్యాయని తెలిపారు. రోడ్లు చిద్రంగా మారి, అస్తవ్యస్తంగా తయారు కావడానికి కారణం అధికలోడు రవాణా కాదా అని ప్రశ్నించారు. ఆ సమయంలో కౌశిక్ రెడ్డి ఏమయ్యారు..? అప్పుడు ఎందుకు ఆరోపించలేదు..? ఇప్పుడు ఎందుకు ఆరోపిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బూడిద లారీల యజమాన్యం దగ్గర్నుండి పైసలు వసూలు చేయడం కోసమే ఎమ్మెల్యే లారీలు ఆపుతున్నాడనంలో సందేహం లేదన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ ను మంత్రి పదవి నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్న కౌశిక్ రెడ్డిని తెలంగాణ రాష్ట్రం నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ద్రోహి, తెలంగాణ ప్రజలపై, తెలంగాణ విద్యార్థులపై రాళ్ళు రువ్విన గుండా పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్రం కోసం అహర్నిశలు కష్టపడి పార్లమెంట్ లో ప్రాణాలు సైతం లెక్క చేయకుండా, తెలంగాణ రాష్ట్రం తెచ్చిన వీరుడు పొన్నం ప్రభాకర్ అని కొనియాడారు. పొన్నం ప్రభాకర్ కు, నీకు నక్కకు... నాగలోకంకు ఉన్నంత తేడా ఉందన్నారు. మరోసారి పొన్నం ప్రభాకర్ పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే హుజురాబాద్ లో తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ సమావేశంలో భోగంపాడు మాజీ సర్పంచ్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి, సిరిసేడు మాజీ సర్పంచ్ బుర్ర రమేష్ లు ఉన్నారు.

## రేపు వ్యవసాయ కార్మిక రాష్ట్ర సదస్సుకు తరలిరావాలి.

**- వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేర నర్సయ్య.**

**సూర్య, ఇల్లంతకుంట.**

సోమవారం హైదరాబాద్ లో నిర్వహించతలపెట్టిన వ్యవసాయ కార్మిక సంఘ రాష్ట్ర సదస్సు కు తరలివచ్చి విజయవంతం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి గన్నెరం నర్సయ్య పిలుపునిచ్చారు. శనివారం మండలంలోని పెద్ద లింగాపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం పై కొనసాగుతున్న ప్రదేశాన్ని సందర్శించి కార్మికులకు కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ అమలు–సవాళ్లు అనే అంశంపై ఈ నెల10న సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగే రాష్ట్రస్థాయి సదస్సుకు హాజరుకావాలని కోరారు. ఈ సదస్సు కు రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి శాఖ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క హాజరవుతున్నా రన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ కార్యదర్శి బి.వెంకట్, అఖిలభారత నాయకులు రాష్ట్ర నాయకులు మేధావులు ఆర్థిక నిపుణులు హాజరవుతున్నారని తెలిపారు. ఉపాధి హామీ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలు పరచడం లేదని, తెలంగాణ రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయంపై విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం కోసం సదస్సును నిర్వహించినట్లు వివరించారు. యూపీఏ ప్రభుత్వంతో నాడు కమ్యూనిస్టు ప్రజా సంఘాల పోరాట ఫలితంగానే గ్రామీణ ఉపాధి హామీ 100 రోజుల పనిని అమలు చేయడం జరిగిందన్నారు. 2014 నుండి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం క్రమేశీ నిధులు తగ్గిస్తూ ఈ పథకాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. అన్ని సమస్యలపై ఈ సదస్సులు చర్చించి భవిష్యత్ పోరాటానికి సిద్ధం కావాలని ఆయన కార్మిక వర్గాన్ని కోరారు. ఈ సదస్సుకు జిల్లాలోని అందరూ ఫీల్డ్ అసిస్టెంట్లు ఉపాధి హామీ మెట్లు,కార్మికులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.



## రెండు లారీలు సీజ్

**- ఏఎంవిఐ బి. స్రవంతి**

**సూర్య, హుజురాబాద్**



అధిక లోడుతో అనుమతికి మించి వెళుతున్న రెండు లారీలను హుజురాబాద్ వద్ద పట్టుకొని సీజ్ చేసినట్లు కరీంనగర్ అసిస్టెంట్ ఎంవిఐ బి. స్రవంతి తెలిపారు. హుజురాబాద్ శివారులో రామగుండం నుండి ఖమ్మం కు అధిక లోడుతో వెళ్తున్న లారీలను హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆపిన నేపథ్యంలో వాటిని స్వాధీనం చేసుకొని, వాటి లోడును పరిశీలించగా 76 టన్నుల బూడిద లోడుతో వెళ్తున్నట్లు స్పష్టమైనదని, వాటిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని, హుజురాబాద్ బస్ డిపోలో ఉంచినట్లు ఆమె తెలిపారు. ఎమ్మెల్యే ఫిర్యాదు మేరకు కరీంనగర్, హుజురాబాద్ రోడ్డు మధ్యలో పలు వాహనాలను తనిఖీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూంగార్డు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ బాలాజీ నగర్ శ్రీనిది లయన్స్ క్లబ్ అధ్యక్షుల ఎన్నిక

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**



కరీంనగర్ లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా వంగళ సంతోష్ రెడ్డి ,ఒంటెల అనిల్ కుమార్ రెడ్డి ఎంపికయ్యారు . దీనికీ గాను జూన్ 7 వ తేధిన సంస్థాపన వేడుక నిర్వహంచారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిధిగా విచ్చేసిన లయన్స్ క్లబ్ కౌన్సిల్ చైర్మన్ హన్మండ్ల రాజిరెడ్డి మాట్లాడుతూ లయన్ క్లబ్ సేవలలో బాగంగా గవర్నమెంట్ హాస్పిటల్లో365 రోజులు ఉచిత అల్పా హారం, మధ్యాహ్న భోజనం పేదలకు పంపిణీ చేస్తున్నామని అనాధ్ర శమంలో పండ్లు వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు బట్టలు పంపిణి చేస్తు న్నామని ఇంకా ఉచిత సేవ కార్యక్రమాలు చెయ్యడంలో మా లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సింహరాజు కోదండరాం,ఎం.వి. రమణారెడ్డి,వలేటి శ్రీనివాసరావు,సామ రాజేంద్ర ప్రసాద్,కొండా రాంబాబు,గాలిపెల్లి వెంకట్,విష్ణువర్ధన్ రెడ్డి, తిరుమలేష్, కోమల్ రెడ్డి కరుణాకర్ పాల్గోని లయన్స్ క్లబ్ సంస్థ యొక్క సేవాలు కార్యక్రమల గురించి తెలిపారు. అధ్యక్షులుగా ఎన్నికైన వంగల సంతోషరెడ్డి, ఒంటెల అనిల్‌కుమార్ రెడ్డిలకు శుభకాంక్షలు తెలియచేసారు.

# జమ్మికుంట పిఎసిఎస్ ఆధ్వర్యంలో జగ్గయ్యపల్లిలో పెట్రోల్ బంక్ ప్రారంభం

**-రైతులకు సేవ చేయడంలో ప్రధాన భూమిక పోషిస్తున్న సొసైటీలు - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి**

**సూర్య, జమ్మికుంట రూరల్**

రైతులకు, వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడంలో సొసైటీలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండల%శీ%లోని జగ్గయ్యపల్లి గ్రామంలో నూతనంగా పెట్రోల్ బంక్ ను ఆయన ప్రారంభించారు. పెట్రోల్ బంక్ తో పాటు ఏటీఎం, ఆయిల్ చేంజ్ 24 గంటల పాటు అందుబాటులోకి తీసుకువచ్చామని, రైతులు, వాహనదారులు దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ డీజిల్ బంక్ గా ఏర్పడ్డ ఈ బంక్ అనధికాలంలోనే నాణ్యమైన డీజిల్ అందించి ప్రజల మన్ననలను పొందిందని, రైతుల, వాహనదారులు, ఈ ప్రాంత ప్రజల నుండి వచ్చిన విజ్ఞప్తి మేరకు పెట్రోల్ బంక్ ను కూడా ప్రారంభించుకున్నామని, దీనికి సంఘం సభ్యులు, ప్రజలు సహకరించారని అన్నారు. సొసైటీ పరిధిలోని ఏడు గ్రామాల ప్రజల సహకారం మరువలేనిదని, అందరి సహకారంతో ప్రారంభమైన ఈ బంక్ మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర రావు, సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సొసైటీ సీఈఓ రవి, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, సొసైటీ మాజీ సీఈవో ప్రకాష్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్, వరంగల్ కోపరేటివ్ మోటివేటర్ పొనగంటి రాజయ్య, నాయకులు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## రామోజీరావు మృతి పట్ల సంతాపం

**సూర్య తిమ్మాపూర్**



తెలుగు మీడియా మొఘల్ గా పేరు పొందిన ఈనాడు గ్రూప్ సంస్థల చైర్మన్ రామోజీరావు మరణం తెలుగు పాఠకులకు తీరని లోటని AIAYS జిల్లా ప్రధాన కార్యదర్శి పారునంది జలపతి అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామోజీ ఫిలిం సిటీ అనే విహంగంలో విహరిస్తూ, తెలుగుతో పాటు 8 భాషల్లో ఈటీవీ ని ప్రారంభించి,అన్నదాత తో రైతన్నలకు చేరువై, ప్రియా పచ్చళ్ల తో భోజనం ప్రియులను ఆకర్షించి, మార్గదర్శి నెలకొల్పి అందరికీ ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచి, గ్రామీణ వార్తలను సైతం తన కలంతో తెరకెక్కించే విధంగా ఈనాడు పత్రికను పరిచయం చేసి, అర్ధాంగి రమాదేవి పేరిట విద్యాబోధన అందిస్తూ, వసుంధరతో మహిళా వ్యాపారులను ప్రోత్సహిస్తూ,88 ఏళ్ల ప్రాయంలో అస్తమించిన ఉషా కిరణుడు మీడియా మొఘల్, ఈనాడు సంస్థల అధినేత రామోజీ రావు మరణం అత్యంత బాధాకరం అని ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాననీ అన్నారు.

## క్రీడా రంగానికి తీరని లోటు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

తెలుగు జర్నలిజానికి విలువలతో కూడిన విశ్వసనీయతను అందించిన ఘనత రామోజీరావుదని తెలంగాణ యోగా అసోసియేషన్ చైర్మన్, ఉపాధ్యక్షులు సర్దార్ రవీందర్ సింగ్, నాగిరెడ్డి సిద్ధారెడ్డిలు కొనియాడారు. 'ఈనాడు' 'ఈటీవీ' ద్వారా క్రీడా రంగంలో సరికొత్త ఒరవడి సృష్టిస్తూ క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి విశేషంగా కృషి చేసినట్లు పేర్కొన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం తొలినాళ్లలో 'ఈనాడు' ద్వారా ప్రతి జిల్లాలో మూడు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడమే కాక యోగా పట్ల సంపూర్ణ అవగాహన కలిగించేందుకు ఆయన చేసిన కృషి మరువలేనిదన్నారు. ఆయన మృతి క్రీడా రంగానికి సైతం తీరని లోటని వారు సంతాపం వెలిబుచ్చారు.

## జూన్ 10 న జరిగే రాష్ట్ర సదస్సు జయప్రదం చేయండి

**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు**

**సూర్య కరీంనగర్ టౌన్**

కరీంనగర్ జిల్లా కరీంనగర్ రూరల్ మండలం ఉపాధి హామీ పర్యటనలో భాగంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పని ప్రదేశాన్ని సందర్శించారు. వారు మాట్లాడుతూ కార్మికులకు పనిముట్లు అందించాలని అదేవిధంగా పని ప్రదేశాలలో వాటర్ టెంట్ మెడికల్ కిట్టు సదుపాయాలు కల్పించాలని రోజుకూలి 600 రూపాయలు 200 రోజుల పని దినాలు కల్పించాలని పాత బకాయిలు అందించాలని పారా గడ్డపార తట్టలు కార్మికులకు ప్రభుత్వము ఇవ్వాలని వారు కోరారు. గ్రామీణ ఉపాధిహామీ చట్టం అమలు–సవాళ్లు,, అనే అంశంపై రాష్ట్ర సదస్సు జూన్10 ఉదయం 10:30 కు సుందరయ్య విజ్ఞాన కేంద్రం హైదరాబాద్ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ సదస్సుకు గ్రామీణ అభివృద్ధి పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క,అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి బి వెంకట్ ,ఎంపి రాజ్యసభ సభ్యులు శివదాసం ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారు. కావున కార్మికులు కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని సదస్సును జయప్రదం చేయాలని వారు కోరారు.

## తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్ష నిర్వహణ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ పట్టణం రేగుర్తిలోని ఓవెల్స్ పాఠశాలలో శనివారం తైక్వాండో కలర్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షను నిర్వహించడం జరిగింది. ఇందులో తైక్వాండో విద్యార్థులు సుమారు 50 మంది బాల బాలికలు పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచి బెల్టులను కైవసం చేసుకున్నారు. ఈ బెల్టుల పరీక్ష ఎగ్జామినర్ గా తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ ట్రెజరర్ అయిన టువంటి జి.సంతోష్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అలాగే జిల్లా సెక్రటరీ ఎస్.సంతోష్ , పెద్దపెల్లి జిల్లా సెక్రటరీ నేవూరి.సతీష్ కుమార్ కోచ్ లు షోయబ్,రమ్య,కిరణ్,కరుణాకర్, శ్రీనిధీ. విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొ న్నారు. ఓవెల్స్ పాఠశాల హెచ్.ఎం.తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యంగా నేటి సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్నటువంటి సమస్యలకు ఆత్మ రక్షణ విద్య ఎంతో అవసరం ఇలాంటి యుద్ధ విద్యల ద్వారా వారు ధైర్యవ ుతో ముందుకు వెళ్లగలరు కాబట్టి ఇటువంటి శిక్షణ అనేటువంటిది ప్రతి బాలికకు ఎంతో అవసరమైన విద్య ఈ యుద్ధ విద్య ను వారు నేర్చుకో వాలని ఓవెల్స్ పాఠశాల హెచ్.ఎం.తిరుపతి రెడ్డి తెలిపారు అని కరీంన గర్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ , సూర్య తైక్వాండో క్లబ్ కోచ్ పెండ్లి.రాజేందర్ తెలుపడం జరిగింది.



## గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష కోసం పకడ్బందీ ఏర్పాట్లు...

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జూన్ 9న ఆదివారం నిర్వహించబడే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష కోసం పెద్దపెల్లి జిల్లా పరిది లోని 14 సెంటర్లలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు పెద్దపల్లి రీజనల్ కో-ఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.లక్ష్మీ నర్సయ్య శనివారం తెలిపారు.గ్రూప్-1 పరీక్షకు పెద్దపల్లి జిల్లా పరిధిలోని పెద్దపల్లిలో 6, సుల్తానాబాద్ లో 2, రామగిరిలో ఒకటి, రామగుండంలో 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, మొత్తం 6098 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలుపుతూ,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ తెలియజేసిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండి పరీక్షా కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల లోపే పరీక్షా కేంద్రం లోపలికి చేరుకోవాలని, 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లభించదని తెలియజేసారు.అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఐడి కార్డ్, మూడు ఫోటోలు తీసుకురావాలని, షూస్ ధరించకుండా కేవలం చెప్పులు ధరించి రావాలని, బయో మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు ఎవరు కూడా మెహందీ,కోన్ లాంటివి లేకుండా చూసుకొని పరీక్షా కేంద్ర సిబ్బందికి సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ డివైజెస్, చేతి గడియారాలు, సెల్ ఫోన్లు తీసుకొని వెళ్ళడానికి అనుమతి లేదని, ఉదయం 9 గంటల లోగా పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు చేరుకోవాలని పెద్దపల్లి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.లక్ష్మీ నర్సయ్య తెలియజేశారు

## రాజీ మార్గమే రాజ మార్గం

**-జూనియర్ సివిల్ జడ్జి రాణి**

**సూర్య సుల్తానాబాద్**



రాజీ మార్గమే రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు సమన్యాయం జరుగుతుందని సుల్తానాబాద్ మున్సిఫ్ కోర్టు ఇంచార్జీ జూనియర్ సివిల్ జడ్జి కే.రాణి అన్నారు. మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక కోర్ట్ ఆవరణలో శనివారం లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి రాణి మాట్లాడుతూ క్షణికావేశంలో చేసిన నేరాలకు కోర్టుల చుట్టూ తిరిగి వ్యయప్రయాసాలకు గురికాకుండా రాజీ మార్గం ద్వారా కేసులను పరిష్కరించుకోవచ్చునని, ఇరుపక్షాల అంగీకారంతో పరిష్కరించబడ్డ కేసులలో ఇరువర్గాలకు న్యాయం జరుగుతుందనీ అన్నారు. లోక్ అదాలత్ లో పరిష్కరించబడ్డ కేసులకు ఎలాంటి అప్పీల్ ఉండదని పేర్కొన్నారు. ఈ లోక్ అదాలత్ లో పలు క్రిమినల్, చెక్ బౌన్స్ , కుటుంబ తగాదాలు, ఆబ్కారీ శాఖ కేసులు, భార్యాభర్తల వివాదాల సంబంధించి 100 కేసులను పరిష్కరించినట్లు తెలిపారు. పలువురు న్యాయవాదులు వివిధ చట్టాలపై కక్షదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, సిఐ సుబ్బారెడ్డి, జూలపల్లి, శ్రీరాంపూర్ ఎస్ఐ లు శ్రీధర్, ఓంకార్ యాదవ్, న్యాయవాదులు మాదూరి ఆంజనేయులు, బోయిని భూమయ్య, ఆవుల శివకృష్ణ సామల రాజేంద్రప్రసాద్, రుద్రారపు నరసయ్య, వడ్లకొండ రవి కిరణ్, బొబ్బిలి శ్యాం లతో పాటు కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## తండ్రి జ్ఞాపకార్థం సిమెంట్ బెంచీలు ఏర్పాటు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం లద్నాపూర్ గ్రామానికి చెందిన కీఃఎదొంతుల రాజు జ్ఞాపకార్థంగా కుమారుడు దొంతుల సాయికృష్ణ %ఓ% బ్రదర్స్ ఆధ్వర్యంలో పన్నూరు పరిధిలో ఫ్రెండ్స్ కేఫ్ లో సిమెంట్ బెంచీ-1,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సహిత నాగేశ్వర స్వామి దేవాలయం లో సిమెంట్ బెంచీలు-2 మరియు కలవచర్ల రహదారి పైన ఒకటి సిమెంట్ బెంచి ఏర్పాటు చేయడం జరిగింది. పన్నూరు గ్రామ ప్రజలు,ఆలయ కమిటీ సభ్యులు,కలవచర్ల గ్రామ ప్రజలు వారిని అభినందించారు.

## విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి

**-మంథని సీ.ఐ ఎన్.వెంకటేశ్వర్లు**

**సూర్య, సెంటినరీ కాలనీ**



విద్యతో పాటు క్రీడలపై విద్యార్థులు దృష్టిసారించాలని మంథని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియం లో శనివారం ఉదయం స్థానిక అండర్-14 చిన్నారుల మధ్య స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్ ను ఆయన ప్రారంభించారు. ప్రతి విద్యార్థి జీవితంలో విద్యకు ఎంత ప్రాధాన్యమిస్తాడో , అదే తరహాలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక శ్రమ లభిస్తుందని, ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు. అండర్-14 'ఏ' జట్టు, 16 ఓవర్లలో 186/3 పరుగులు చేయగా, 'బీ' జట్టు182/7 పరుగులు సాధించింది. ఈ కార్యక్రమంలో రామగిరి ఆర్ఎంపీల సంఘం అధ్యక్షులు డాక్టర్ బొద్దుల జగన్, సూదుల ఐలయ్య, సంగెం రాజేందర్, పార్థు, పీవీరావు, తిరుపతి రెడ్డి, బొడిగే శ్రీధర్, తన్నీరు ప్రదీప్, కెప్టెన్లు పల్లె సాక్షిత్ రావు, పుల్లెల సంప్రీత్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన నియామకం

**సూర్య-పెద్దపల్లి టౌన్**



బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా జాతీయ బీసీ యువ జన సంఘం ఉపాధ్యక్షుడుగా వడ్కపూర్ గ్రామానికి చెందిన రంగు రాజేష్ ను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు నోమూరి శ్రీధర్ రావు నియామక పత్రం అందజేశారు. బిసి సంఘం నాయకులను ఏకం చేసి వారి హక్కుల కోసం పోరాటం చేస్తానని అలాగే తన నియామకానికి సహకరించిన బీసీ నాయకులకు రాజేశం ధన్యవాదాలు తెలిపారు.

## నిరుపేద మృతుడి కుటుంబానికి చేయూత

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



పద్మశాలి కుటుంబానికి చెందిన నిరుపేద పెండ్యం నగేష్ ఇటీవల మృతి చెందడంతో పెద్దపెల్లి జిల్లా పద్మశాలి సేవా సంఘం అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి ఒక కింటాల్ బియ్యాన్ని అందించారు. శనివారం మృతిని కుటుంబాన్ని పరామర్శించిన అనంతరం మాట్లాడుతూ జిల్లా పద్మశాలి అడాక్ కమిటీ ఆధ్వర్యంలో నిరు పేదలు ఎవరైనా పద్మశాలి కులస్తులు మృతి చెందిన నిరుపేద అమ్మాయి వివాహం జరిగిన మరియు నిరుపేద విద్యార్థులు పై చదువులు చదువుకునేందుకు ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారిని గుర్తించి వారికి జిల్లా అడక్ కమిటీ ఆధ్వర్యంలో చేయూతనందించి ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడక్ కమిటీ సభ్యులు సబ్బని రాజమల్లు, పెగడ చందు, ఆడెపు అంబదాస్, గాదాసు రవీందర్, మాజీ సర్పంచ్ ఆడెపు రాజు, ఆడెపు శ్రీనివాస్, కాల్వ శ్రీరాంపూర్ అధ్యక్షులు గోలి సుధాకర్, ఓడ్నాల శ్రీనివాస్, రాజయ్య, నరసయ్య, రమేష్, కాసర్ల శ్రీనివాస్, ఎనగందుల సంతోష్, వడ్డేపల్లి వెంకన్న, లతో పాటు మృతుని కుటుంబ సభ్యులు పద్మశాలి కుల బాంధవులు పలువురు పాల్గొన్నారు.

## మృగశిర కార్తితో...
## చేపల కోసం బారులు తీరిన జనం..

**సూర్య-పెద్దపల్లి టౌన్**



పెద్దపల్లి పట్టణంలోని ప్రజలు మృగశిర కార్తి సందర్భంగా చేపల దుకా ణాల వద్ద కొనేందుకు ప్రజలు ఉదయం నుంచి బారులు తీరారు. చేపలు పట్టే మతక్స్యకారులు ఉదయాన్నే చేపలు పట్టుకొని మార్కెట్కు తీసుకువచ్చి ప్రజలకు అందుబాటులో ఉంచారు. మృగశిర కార్తి సందర్భంగా చేపలు తినడం వల్ల మున్నూరు రోగాలు పోతాయని ప్రజల నమ్మకమని చేపల వ్యాపారులు తెలిపారు.

## వేములవాడ "కోడెలకు" గోశాలకు దానం

**సూర్య ముత్తారం**



వేములవాడ లోని "కోడెలకు" గోశాలకు వంద వరిగడ్డి కట్టలు దానం చేశారు. ముత్తారం మండలంలోని హరిపురం గ్రామానికి చెందిన ఏగుర్ల కుమార్ వేములవాడలోని "కోడలకు" గోశాలకు వంద వరిగడ్డి కట్టలను తన సొంత ఖర్చులతో సమకూర్చి ట్రాలీలో తీసుకవెళ్లి గోశాల అధికారులకు అందజేశారు. మూగజీవాలైన కోడలకు వంద వరిగడ్డి కట్టలను అందజేసిన ఏగుర్ల కుమార్ కు వేములవాడ రాజరాజేశ్వర స్వామి దీవెనలు ఎల్లప్పుడూ ఉండాలని గోశాల అధికారులు అన్నారు. హరిపురం గ్రామస్తులు, మండలంలోని ప్రజలు కుమార్ ను అభినందించారు.

## కేంద్ర ప్రభుత్వం రామోజీ రావుకు భారతరత్న ప్రకటించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు జీవితం ఎందరికో స్ఫూర్తి దాయాకమైనదని కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్మరణ సభలో వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడారు. సామాన్య స్థాయి నుంచి అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి రామోజీరావు ఎదిగారన్నారు. ఒకప్పుడు పత్రికలు గ్రామాలకు చేరాలంటే ఒకటి రెండు రోజులు పట్టేది. ఈనాడు పత్రికను స్థాపించి సూర్యోదయం వేల పల్లేపల్లెకు గడపగడపకు పత్రిక చేరేలా విప్లవత్మాక మార్పులు తీసుకవచ్చారాన్నారు. స్థానిక సంఘటనల సమాచారం కూడా ప్రజలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎడిషన్ లను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు మరింత పల్లెల వార్తలకు ప్రాధాన్యత కల్పించడం కోసం నియోజకవర్గ పేజీలు తీసుకొచ్చి ప్రజా సమస్యలు పరిష్కారానికి వేదికగా మార్చారాన్నారు. ఈనాడు పత్రికతో పాటు ఈ టీవి ని దేశ వ్యాప్తంగా 8 బాషల్లో ప్రజలకు సమాచారం అందిస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలిపారన్నారు. అనేన్నో రంగాల్లో విశేష సేవలందించిన రామోజీరావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు తో సత్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండ సాయి పాత్రికేయులు జబ్బార్ ఖాన్, ఆరేపల్లి శంకర్, దండే కృష్ణ, నల్లవెల్లి శంకర్ బొమ్మగాని అనిల్, రంగు సత్యనారాయణ గౌడ్, నీలం శ్రీనివాస్, ఎం ఏ రఫీక్, గుర్రం లక్ష్మీమల్లు, తోట రాజ్ కుమార్, జంగపల్లి చిన్న శ్రీనివాస్, వడ్లకొండ తిరుపతి గౌడ్, మట్ట రాజయ్య, గుర్రం శంకర్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సర్వం సిద్ధం..

**- అభ్యర్థులు 9 గంటల వరకే కేంద్రాలకు చేరుకోవాలి..**

**- 36 పరీక్ష కేంద్రాలు.. 18663 మంది అభ్యర్థులు..**

**- 10 గంటల తర్వాత పరీక్ష కేంద్రాల్లోకి అనుమతి లేదు..**

**- నిబంధనలు పాటించాలి - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**11 సూర్య కరీంనగర్ ప్రతినిధి**

నేడు (ఆదివారం) జరగనున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఒక ప్రకటన లో తెలిపారు. టీజీపీఎస్సీ రూపొందించిన నిబంధనలను అభ్యర్థు లు తప్పకుండా పాటించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరీక్ష సజావుగా నిర్వహించేందుకు గానూ జిల్లా నుంచి గ్రూప్ వన్ ప్రిలిమ్స్ పరీక్షకు హాజరవుతున్న 18663 మంది అభ్యర్థుల కోసం 36 పరీక్ష కేంద్రాల్లో కనీస సౌకర్యాలు సదుపాయాలు కల్పించినట్లు తెలిపారు. 36 మంది డిపార్ట్మెంటల్ అధికారులు, 36 మంది అబ్జర్వర్లు, ఏడుగురు రూట్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏడుగురు, 208 మంది ఐడెంటిఫికేషన్ అధికారులను నియమించినట్లు తెలిపారు. పరీక్ష రోజు ఉదయం 9 గంటల నుంచి అభ్యర్థులను పరీక్ష హాల్లోకి అనుమతి స్తారని, 10 గంటలకు పరీక్ష కేంద్రాల గేట్లను మూసివేస్తారని, 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యం అయినా ఎవరిని అనుమతించరని పేర్కొన్నారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు హాల్ టికెట్లో ఉన్న నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు. అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో , ఒరిజినల్ ఆధార్ కార్డ్ , డ్రైవింగ్ లైసెన్స్, ఉద్యోగి గుర్తింపు కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాలని సూచించారు. హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించకపోతే 3 కలర్ ఫోటోలు తీసుకొని హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావాలని తెలిపారు. అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూసుకున్నట్లయితే పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చని , పరీక్ష రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్ష హాల్లోనికి మొబైల్ ఫోన్స్, స్మార్ట్ వాచ్, క్యాలిక్యులేటర్ , వైట్ పేపర్స్ , పెన్ డ్రైవ్ , టాబ్లెట్ , హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన ఎలక్ట్రానిక్ గ్యాడ్జెట్స్ అనుమతి లేదని స్పష్టం చేశారు. అలాగే అభ్యర్థులు షూస్ కాకుండా కేవలం చెప్పులను మాత్రమే ధరించి రావాలని తెలిపారు. పరీక్ష పూర్తయిన తర్వాత మధ్యాహ్నం 1 గంట వరకు ఎవరిని బయటకు పంపించేది లేదని, అభ్యర్థులు పరీక్ష రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకువెళ్లడానికి వీలుగా ఉంటుందన్నారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్ మాస్ కాపీ చేసినట్లయితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి 144 సెక్షన్ అమల్లో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. ప్రిలిమ్స్ పరీక్ష సజావుగా సాగేలా అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టామని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## బంగారానికి మెరుగు పెడతామంటూ మోసం

**- పట్టుకొని దేహశుద్ధి చేసిన గ్రామస్తులు - పోలీసులకు అప్పగింత**

**- నిందితులను ఆటో లో తరలిస్తున్న పోలీసులు**

**సూర్య కోనరావుపేట**



ఇద్దరు వ్యక్తులు ఓ వృద్ధురాలిని మోసం చేసేందుకు ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు పట్టుకొని దేహశుద్ధి చేసిన సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మల్కపేట గ్రామంలో శనివారం జరిగింది. మల్కపేట గ్రామానికి చెందిన కట్లె మల్లవ్వ అనే వృద్ధురాలి వద్దకు బీహార్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు వచ్చి బంగారానికి మెరుగుపెడతామని చెప్పగా నమ్మిన వృద్ధురాలు మెడలోని పుస్తెలతాడు ఇవ్వగా వారు బంగారు గొలుసుకు కెమికల్ పూశారు. దీంతో బంగారం గొలుసు నల్లబడడంతో వృద్ధురాలు ఒక్కసారిగా అరవడంతో స్థానికులు వచ్చి వారిని పట్టుకొని గ్రామపంచాయతీ వద్దకు తీసుకెళ్లి దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు. ఇద్దరిని స్టేషన్ తరలించి విచారణ చేస్తున్నామని ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## రామోజీరావు మృతి పట్ల ప్రజా సంఘాల సంతాపం

**సూర్య, హుజురాబాద్**

ఈనాడు గ్రూపు పత్రికల అధిపతి రామోజీరావు అకాల మృతి పట్ల శనివారం రాత్రి హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ప్రజాసంఘాల నాయకులు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా వారు కొవ్వొత్తులతో నివాళులర్పించారు. పత్రికా రంగానికి రామోజీరావు చేసిన సేవలను వారు కొనియాడారు ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దాట్ల ప్రభాకర్, సందెల వెంకన్న, పాక సతీష్, కంకణాల జనార్దన్ రెడ్డి, చందుపట్ల జనార్ధన్, ఎండి ఖలీద్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్ పటేల్, జమదగ్ని, అమరేందర్, , వేల్పుల ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, శ్రీనివాస్ రెడ్డి, చంద్రగిరి మల్లేశం, శ్రీనివాస్ రఘుపతి పాల్గొన్నారు

## విద్యుత్ ఘాతంతో వ్యక్తి మృతి

**సూర్య గన్నేరువరం**



మండలంలోని కాసింపేట గ్రామానికి చెందిన జక్కనపెల్లి రాయమల్లు (42) తన సోదరి నిర్మిస్తున్న నూతన గృహంలో ఫ్లోరింగ్ వర్క్ నిర్వహిస్తుండగా మోటర్ వైర్ పెట్టె క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై ఆసుపత్రికి తరలించే లోపు మృతి చెందినారు.మృతుని భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం జిల్లా కేంద్రానికి పోలీసులు తరలించారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యా బోధన

**-యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్**

**సూర్య, చొప్పదండి**

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా రెవెల్లి స్కూల్ హెచ్ఎం సిరిపురం ఆనందం ఆధ్వర్యంలో ఉపాధ్యా యులు శనివారం డోర్ టు డోర్ క్యాంపెయిన్ నిర్వహించి పలువురు విద్యార్థులను పాఠశాలలో చేర్పించారు.హెచ్ఎం ఆనందం మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల పథకం కింద ప్రభుత్వం పాఠశాలలో ఇన్నర్ ఎలక్ట్రిసిటీ, ఫ్యాన్స్,మంచినీటి సౌకర్యం, అధునాతన టాయిలెట్స్ వంటి మౌలిక సౌకర్యాలను కల్పించి ఒదన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ముల్కల కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి పునాదులు వేసే నాణ్యమైన విద్య,గుణాత్మక బోధన అందించబడుతుందన్నారు. ఖరీదైన టీవీలలో ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానెల్ డిస్ప్లే ద్వారా డిజిటల్ బోధన జరుగు తుందన్నారు. నిపుణులైన ఉపాధ్యాయుల బోధనతోపాటు ఎప్పటికప్పుడు వారికి వృత్యంతర శిక్షణ ఇస్తూ వినూత్న (విద్యార్థి కేంద్రీకృత) బోధనా విధానాలు అమలు జరుగుతున్నాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎపిసి చైర్మన్ సునన్య, ఉపాధ్యాయులు రాజిరెడ్డి అరుణశ్రీ, లలిత, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## పరీక్ష కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం సెంటినరీ కాలనీ లోని జేఎన్టీయూ కళాశాలలో ఈ నెల 09 వ తేదీన నిర్వహించే గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు సంబంధించిన పరీక్షా కేంద్రాలను జిల్లా నోడల్ అధికారి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జల్ద అరుణశ్రీ శనివారం సందర్శించడం జరిగింది. ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రీజనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ కె. లక్ష్మీ నర్సయ్య, టిజిపిఎస్.సి. అజయ్ కుమార్, రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేయండి.

**సూర్య కోనరావుపేట**



మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్ ఎలగందుల భిక్షపతి మాదిగ అన్నారు. శనివారం నిమ్మపల్లి లో ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పీ, అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లాలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ గద్దె నిర్మాణంతో పాటు గ్రామ కమిటీలు వేయాలని అన్నారు.జులై 7 న వర ంగల్ లో జరిగే మాదిగల ఆత్మగౌరవ కవాతు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని ప్రతి గ్రామం నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరుకావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు మంగలి చంద్రమౌళి మాదిగ, డప్పుల నాగరాజు మాదిగ, మాట్లా పోశయ్య మాదిగ,లింగంపల్లి జాన్ మాదిగ, మల్యాల లచ్చయ్య మాదిగ, దొబ్బల భూమయ్య మాదిగ, గొర్రె సుధాకర్ మాదిగ, మల్యాల జాన్సన్ మాదిగ పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు.....

**-గ్రామస్తుల కన్నీటి వీడ్కోలు....**

**సూర్య శంకరపట్నం**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండల పరిధిలోని అంబాల్ పూర్ గ్రామ ంలో మాజీ ఉప సర్పంచ్ గాజుల మల్లయ్య శనివారం అనారోగ్యంతో మృతి చెందగా మృతునికి కొడుకులు లేకపోవడంతో భార్య మాజీ సర్పంచ్ గాజు ల లక్ష్మి, కుమార్తెలు అనుష, నిరోషా, ఇద్దరు కుమార్తెలే కావడంతో పెద్ద కుమార్తె సంఘాల అనూష తండ్రికి కర్మకాండలను నిర్వహించింది. ఈ దృశ్యం మండలంలోని వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు మల్లయ్యకు ఘన నివాళు లర్పించారు. కర్మ కాండలను చూసిన గ్రామస్తులు కండతడి పెట్టించింది.

## ఉరేసుకొని మహిళ ఆత్మహత్య

**సూర్య కోనరావుపేట**



మానసిక వ్యాధితో బాధపడుతూ ఓ మహిళ ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం మంగళపల్లి గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఆవురం రాజవ్వ (55) గత కొన్నేళ్లుగా మానసిక పరిస్థితి సరిగా లేకపోవడంతో కుటుంబసభ్యులు హైదరా బాద్ లోని హాస్పిటల్ చికిత్స చేయిస్తున్నారు.మృతురాలికి భర్త చంద్రయ్య, కురుమారుడు శరత్,కూతురు శ్వేత లు ఉండగా కుమారుడు సిరిసిల్లలో నివాసం ఉంటున్నాడు.ఈ క్రమంలో రాజవ్వ కుటుంబసభ్యులతో కలిసి శు క్రవారం రాత్రి భోజనం చేసి పడుకున్నారు.కూతురు రాత్రి ఒంటి గంటకు మెలుకువ వచ్చి లేచి చూసేసరికి రాజవ్వ ఇంటిముందు ఉన్న చెట్టుకు ఉరేసుకొని విగతజీవిగా ఉంది.వెంటనే ఇంట్లోకి వచ్చి చెప్పడంతో స్థానికుల సహాయంతో కిందికి దింపారు.పోలీసులు వచ్చి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సిరిసిల్ల ఏరియా హాస్పటల్ కు తరలించారు.మృతుకి మృతురాలి భర్త చంద్రయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

## అక్షర యోధుడు రామోజీరావు అస్తమయం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సంతాపం**

**సూర్య, వేములవాడ**

ఈనాడు గ్రూపు సంస్థల చైర్మన్ చెరుకూరి రామోజీరావు అస్తమయంపై ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థిం చారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రామోజీరావు అంటే క్రమశిక్షణ,సమయపాలన, నిబద్ధత కు మారుపేరని కొనియాడారు.ఎక్కడా తలవంచకుండా విలువలతో సంస్థలను నడిపిన విధానం ప్రతి ఒక్కరికీ ఆదర్శనీయమని పేర్కొన్నారు. తెలుగు భాష వికాసానికి సంస్కృతి సాంప్రదాయాలకు ఈనాడు పత్రిక ద్వారా చేసిన సేవలు చిరస్మరణీయమని ఆది ఎమ్మెల్యే శ్రీనివాస్ అన్నారు.

## క్రీడల్లో గెలుపు ఓటములు సహజం

**- చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు**

**సూర్య కోనరావుపేట**



ఆటల్లో గెలుపు ఓటములు సహజ మని, వాటిని క్రీడా స్ఫూర్తితో తీసు కొని ముందుకెళ్లాలని చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు అన్నారు. శని వారం మండలంలోని మరిమడ్ల గ్రామంలో నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈసందర్భంగా మొదటి విజేత కోనరావుపేట జట్టుకు రూ.20వేల నగదు మాజీ జడ్పీటిసి శ్రీ కుమార్ అందజేశారు.రన్నర్ ఆఫ్ మరిమడ్ల జట్టుకు రూ. 10 వేల నగదును ఇదే గ్రామానికి చెందిన భాస్కరరావు. అందజేశారు అనంతరం సీఐ మాట్లాడుతూ ఆటలు ఆడితే శారీరక మానసిక ఉల్లాసానికి దోహదపడు తుందన్నారు.క్రీడాకారులు క్రీడల్లో రాణించి కన్నవారికి,ఊరికి మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి మాజీ సర్పంచ్ మాట్ల అశోక్, ఎంపిటిసి కోనేరు రేణుక, నాయకులు జింక శ్రీనివాస్,రాజం,నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సూర్య
ప్రతి దినపత్రిక
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

ఆదివారం 9 జూన్ 2024



# జాగిలానికి నివాళులు అర్పించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సూర్య సిరిసిల్ల టౌన్**

దొంగలను హంతకులను పట్టుకునే పోలీస్ జాగిలం ఒకటి శనివారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది.జిల్లా ఎస్పీ అఖిల్ మహాజాన్ పోలీస్ జాగిలం రాజాకు పుష్ప గుచ్చాలు వేసి ఘన నివాళులు అర్పించారు.రాజన్న సిరిసిల్ల జిల్లా హెడ్ క్వార్టర్ లో పోలీస్ జాగిలం లాబ్రడార్ రిట్రీవర్ సంతతికి చెందిన రాజా వయస్సు 15 సంవత్సరాలు అనారోగ్యంతో శనివారం ఉదయం మరణించినది.జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో పోలీస్ అధికారులు,పోలీస్ జాగిలం హ్యాండ్లర్ మల్లేశంతో కలసి రాజా పై పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించి,రాజా సేవలు మరువలేనివని సంతాపాన్ని



వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాటా ్లడుతూ రాజా గత 14 సంవత్సరాల నుండి జిల్లాలో విఐపి.వివిఐపిలు సందర్శిం చినప్పుడు ఆర్ఓపి స్నిపర్,బాంబులు, మందు పాత్రలు,గుర్తించడంలో చాక చక్యంగా వ్యవహరించి విధులు నిర్వ హించేదని కొనియాడారు.2010 సంవ త్సరంలో రాజా తన హ్యాండ్లర్ మల్లేశం తో పాటుగా ఎనిమిది నెలల పాటు ఐఐటిఏ మొయినాబాద్ నందు బేసిక్ ట్రైనింగ్ పూర్తి చేసుకుని జిల్లాకు కేటాయించగా జిల్లాలో గత 14 సంవత్సరాలుగా సేవలందించిందని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆర్.ఐలు యాదగిరి,మాధుకర్, రమేష్,రాజా,హ్యాండ్లర్ మల్లేశం,డాగ్ స్క్వాడ్ సిబ్బంది,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## తంగళ్ళపల్లి రెడ్డి సంఘం ఆధ్వర్యంలో బోనాల పండుగ

**సూర్య తంగళ్ళపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలో రెడ్డి జన సమితి (రెడ్డి సంఘం) ఆధ్వర్యంలో పోచమ్మ బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించి అమ్మవారికి మొక్కులు చెల్లించిన రెడ్డి కులస్తుల కుటుంబ సభ్యులు.సమృద్ధిగా వర్షాలు పడి పంటలు బాగా పండాలని, అమ్మవారి దీవెనతో అన్ని కుటుంబాలు బాగుండాలని వేడుకున్న రెడ్డి కుల బాంధవులు,ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం అధ్యక్షులు ఎడమల బాల్ రెడ్డి, సిరిసిల్ల ఫ్యాక్స్ వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకటరమణారెడ్డి, రెడ్డి సంఘం నాయకులు పుర్మాని రామలింగారెడ్డి, సంఘ కార్యవర్గ సభ్యులు గంగ రాజు రెడ్డి, ఆసాని బాల్ లింగా రెడ్డి,దోర్నాల జయరాం రెడ్డి,సందిరి సంజీవరెడ్డి,ఆసాని సత్యనారాయణరెడ్డి ఎడమల హనుమంత రెడ్డి, ఎగుమామిడి కృష్ణారెడ్డి,ఏగుమామిడి విజయేందర్ రెడ్డి,ఫ్రెండ్స్ క్లబ్ అధ్యక్షులు ఎడమల శ్రీధర్ రెడ్డి, గంగ హనుమంత రెడ్డి,ఎడమల ప్రతాపరెడ్డి,గంగ కృష్ణారెడ్డి,అక్క పెల్లి గంగారెడ్డి,బేంద్రం నారాయణరెడ్డి,రెడ్డి కులస్తులు పాల్గొన్నారు.

## భాజపా అధ్వర్యంలో రామోజీరావు మృతిపట్ల సంతాపం

**-రామోజీరావు చిత్రపటానికి ఘన నివాళులు**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణంలో భాజపా శ్రేణుల అధ్వర్యంలో ఈనాడు గ్రూప్స్ సంస్థల చైర్మన్ రామోజీ రావు శనివారం వేకువజామున స్వర్గస్థులైన నేపథ్యంలో రామోజీరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భాజపా శ్రేణులు మాట్లాడుతూ వారి మృతి చాల బాధాకరమైన విషయమని,చిన్న రైతు కుటుంబంలో జన్మించి ఎంతో కష్టపడి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఈనాడు దినపత్రిక ను ఏర్పాటు చేసి పేద ప్రజల గొంతుగా ప్రభుత్వాలు ఏవైనా ప్రజల పక్షాన నిలిచి సినిమాల ద్వారా, బుల్లి తెర ద్వారా ఎంతో మంది కళాకారులకు జీవితాన్నిచ్చిన రామోజీరావు సేవలు చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. అనంతరం రామోజీరావు చిత్ర పటానికి నివాళులు అర్పించి, సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లిఖార్జున్,బిజెపి పట్టణ అధ్యక్షులు, కౌన్సిలర్ రేగుల సంతోష్ బాబు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి మహాకాళి శ్రీనివాస్, పిన్నింటి హనుమాండ్లు,వివేక్ రెడ్డి,నామాల శేఖర్, కోరేపు నరేష్,రమేష్,తదితర బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండల శాలివాహన అధ్యక్షుడిగా జనార్ధన్

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండల కేంద్రంలో శాలివాహన మండల సంఘం ఎన్నికలు నిర్వహించగా సంఘ సభ్యులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల శాలివాహన సంఘం అధ్యక్షునిగా నేల్లుట్ల జనార్ధన్, గౌరవ అధ్యక్షులుగా ఇల్లందు అంజయ్య,ఉపాధ్యక్షులుగా కోరపు మహేందర్, ఎలగందుల రవి ,ప్రధాన కార్యదర్శిగా నాంపల్లి మల్లేశం ,బెక్కంటి పరశురాములు, కోశాధికారిగా రాచర్ల రాజేశం , కార్యవర్గ సభ్యులుగా మొగిలిపాలెం రాజేశం, ఆవునూరి అంజయ్య ,గంగాధర మల్లేశం ,నెల్లుట్ల రాజు, నాంపల్లి మల్లేశం, రాచర్ల సత్యనారాయణ ,కోరం నర్సన్న, ఎలగందుల మల్లేశం, విలాసాగర్ శంకరయ్య, సిరికొండ ప్రసాద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు, ఈ సందర్భంగా జనార్ధన్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో సంఘ సభ్యులు ఎన్నుకున్నందుకు మండల శాలివాహన సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా కృషి చేస్తానన్నారు

## మృతుని కుటుంబానికి చేయూత

**సూర్య ముస్తాబాద్**



ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన కరికే నాంఎల్లి అనే వ్యక్తి ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదములో మృతి చెందాడు.మృతుని ఆర్థిక పరిస్తితి దయనీయ స్థితిలో ఉందన్న విషయము తెలుసుకున్న మండల కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకుడు దీటి నరసింహులు తన వంతు సాయంగా ఆ కుటుంబానికి 50 కిలోల బియ్యాన్ని అందించాడు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సద్ది మధు,మచ్చ కొండయ్య,ముక్క నరసింహులు,సుంచు శంకర్,నల్ల బలెల్లు,పల్లటీ రాజము,బిస్కె నాంపెల్లి,మద్దికుంట రాజయ్య, సారుగు రాకేష్,శీల భాను, మేంగని వివేక్,తదితరులు పాల్గొన్నారు.

## బావిలో దూకి వృద్ధురాలు ఆత్మహత్య.

**సూర్య బోయినపల్లి**



బోయినపల్లి మండలం వెంకట్రావు పల్లె గ్రామంలో ఎర్ర లక్ష్మి అనే వృద్ధురాలు బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నది. వివరాల్లోకి వెళితే వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఎర్ర లక్ష్మి అను ఆమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ రాత్రి సమయంలో బావిలో దూకి ఆత్మహత్య చేసుకోగా మృతురాలు కుమారుడు ఎర్ర మోహన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పృథ్వీధర్ గౌడ్ తెలిపారు.

### ఆరుద్ర నక్షత్రం సందర్భంగా

## రాజన్నాలయంలో ప్రత్యేక పూజలు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా,వేములవాడ శ్రీ పార్వతీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శనివారం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా ఉదయం శ్రీ స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం పరివార దేవతార్చనలను ఆలయ అర్చకులు నిర్వహించారు.సాయంత్రం సదస్యం అనంతరం స్వామివారిని భక్తులు దర్శించుకున్నారు.

## ఘనంగా శ్రీనివాస్ ముదిరాజ్ జన్మదిన వేడుకలు

**సూర్య వేములవాడ టౌన్**



తెలంగాణ షార్ట్ ఫిల్మ్ మేకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సీనియర్ నటుడు, దర్శకులు శ్రీనివాస్ ముధిరాజ్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని మన విలేజ్ సినిమా అధినేత, సీనియర్ నటులు,దర్శక, నిర్మాత బడుకోలు దేవేందర్ రెడ్డి అధ్వర్యంలో శనివారం వేములవాడ పట్టణంలో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచి, ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి శ్రీనివాస్ ను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎండి రఫిక్, అసోసియేషన్ నాయకులు రామోజు అశోక్ చారి, నిమ్మల శ్రీనివాస్,శ్రీరామోజు మధు, విశ్వజ్ఞ చారి,లోకిని కుమార్, భీముని లావణ్య,చిరంజీవ రెడ్డి,మధు,సిరిసిల్ల దేవన్న, కంకటి సురేష్,మన సినిమా ముచ్చట్లు యూట్యూబ్ ఛానల్ టీం,పాల్గొన్నారు.

## బడిబాట కార్యక్రమం సందర్శించిన మండల విద్యాధికారి

**సూర్య బోయినపల్లి**



ప్రభుత్వ బడుల్లో బడిబాట కార్యక్రమం సందర్భంగా మండల విద్యాధికారి శ్రీనివాస్ దీక్షిత్ వివిధ పాఠశాలలో బడిబాట కార్యక్రమాన్ని సందర్శించారు. నర్సింగాపూర్ వెంకటరావుపల్లి కొదురుపాక వరద వెల్లి బోయిన్పల్లి బూరుగుపల్లి పాఠశాలలో జరుగుతున్న బడిబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మ బడిబాట కార్యక్రమం జూన్ ఆరవ తేదీ నుంచి 21వ తేదీ వరకు అమలు చేయడం జరుగుతుంది. ఇందులో ఉపాధ్యాయులు ప్రధానోపాధ్యాయులు గ్రామ వివో లు పాల్గొని పాఠశాల విద్యార్థుల నమోదును పెంచాల్సిందిగా కోరడం జరిగినది . ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉచిత పాఠ్య పుస్తకాలు నోటు పుస్తకాలు యూనిఫార్మ్ పాఠశాలను ప్రారంభం కాక ముందే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అన్ని ఉన్నత పాఠశాలలో కూడా స్మార్ట్ క్లాస్ రూమ్ఏర్పాటు చేశారని, ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థులను ఉన్నత తీరాలకు చేర్చాల్సిందిగా కోరడం జరిగినది. అన్ని పాఠశాలలో చీకటి ఆట స్థలాలు కలవు ఇట్టి విషయంలో ప్రైవేటు పాఠశాలలు వెనుకబడి ఉంటాయని సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ అని వివేకానందు చెప్పినటువంటి నా నుండి నీ గుర్తుంచుకోవాలని తెలియజేయడం జరిగినది. శ్రావణ్ కుమార్,తిరుపతి నాయక్, భూమయ్య, సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ

**సూర్య ముస్తాబాద్**



అవునూర్ గ్రామములో చత్ర పతి శివాజీ మహారాజ్ సేన అధ్యక్షులు కసారపు రవి అధ్వర్యంలో హిందూ సామ్రాట్ చత్రపతి శివాజీ విగ్రహానికి భూమి పూజ చేసారు.ఈ కార్యక్రమములో అధ్యక్షులు కసారపు రవి, క్యాషియర్ అంజిరెడ్డి,కార్యదర్శి సత్యము,సొల్ల క్రాంతి, విశ్వనాథ్,వేణు, రవి,గుండం నర్సయ్య,మిర్యల్ కార్ శ్రీనివాస్,సతీష్ రావు పాల్గొన్నారు.

# ఇటుక బట్టీలకు తరలుతున్న చెరువు మట్టి

- ఇప్పటికే సుమారు 100 ట్రిప్పుల మట్టి రవాణా
- నిరంతరంగా ఇదే తంతు
- పట్టించుకోని అధికారులు



**సూర్య ఎండపల్లి**

అధికారుల అలసత్వం, పర్యవేక్షణ లోపం కారణంగా లక్షలాది రూపాయలు విలువ చేసే చెరువు మట్టి అక్రమంగా ఇటుక బట్టీలకు చేరుతుంది. ఎండపల్లి మండలంలోని గుల్లకోట,రాజారాంపల్లి గ్రామానికి ఇతర ప్రాంతాల నుండి కొన్నేళ్లుగా ఇటుకల తయారీ కి వేసవి కాలంలో వేలాది ట్రిప్పుల చెరువు మట్టిని



అడ్డూ అదుపు లేకుండా యదేచ్ఛగా లారీల ద్వారా బట్టీలకు తరలిస్తున్నారు.ఈ మట్టి మాఫీయా పై సంభందిత శాఖల అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా తూతూమంత్రంగా వారిని మందలించి వదిలివేసినట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిని అదునుగా తీసుకున్న సదరు అక్రమార్కులు రహదారుల పక్కనే ఇటుక బట్టీలను నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇటుక బట్టీలు నిర్వహించాలంటే ముందుగా గ్రామ పంచాయతీ, భూగర్భ గనులు, కాలుష్య నియంత్రణ అధికారుల వద్ద నుండి అనుమతులు పొంది ఉండి. ప్రజల నివాస ప్రాంతానికి 1 కిలో మీటరు దూరంలో ఏర్పాటు చేయాలి. పంట పొలాలకు కనీసం వంద మీటర్ల దూరంలో ఉండాలి. ప్రధాన రహదారికి 200 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలి. ఇటుకను కట్టెలు, ఉక తో మాత్రమే కాల్చాలి. ఇటుకను కాల్చిన తరువాత వచ్చే బూడిదను నిర్దేశిత ప్రాంతాలకు ఎప్పటికప్పుడు తరలించాలి. ఇటుక బట్టి లలో పనిచేసే కార్మికులకు కనీస సదుపాయాలు కల్పించాలి. కానీ ఇవేమి పాటించకుండా ధనార్జనే ధ్యేయంగా యజమానులు నడుపుతున్నారు. మట్టి తవ్వకాలలో వాల్టా చట్టాలను తుంగలో తొక్కుతూ పరిమితికి మించిన అధిక లోడ్ లతో ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు అక్రమార్కుల ఆగడాలను అరికట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.



## నీట్ 2024 రిజల్ట్స్ లో సెయింట్ జార్జ్(CBSE) విద్యార్థుల ప్రభంజనం

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్లోని సెయింట్ జార్జ్ ఇంటర్నేషనల్ పాఠశాల (CBSE)లో చదివినటువంటి విద్యార్థులు జయంత్ (12వ తరగతి) 479 మార్కులు, మొదటి 10వ తరగతి బ్యాచ్ విద్యార్థిని D.అపూర్వ 544 మార్కులు, 10వ తరగతి రెండవ బ్యాచ్ విద్యార్థులు A.రుచిత 589, G. చంద్ర వేణు 483 మార్కులు సాధించినందుకుగాను అభినందన సభ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా చైర్మన్ డా.పి.ఫాతిమా రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల యొక్క పట్టుదల, తల్లిదండ్రు లతోడ్పాటు, అధ్యాపక బృందం యొక్క కృషి రిజల్ట్ ని తీసుకొచ్చిందని అభినందించి, వీరందరూ మంచి డాక్టర్లుగా దేశానికి సర్వీస్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపల్స్ భార్గవ్, వి.నిరంజన్, ఆధ్యాపక బృందం, విద్యార్థినీ విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ మోసగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండండి ..

- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



**సూర్య సిరిసిల్ల టౌన్**

సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరు కూడా మీ ప్రమేయం లేకుండా వచ్చిన ఓటీపీ నెంబర్ ఇతరులకు చెప్పవద్దని, ఇతర బ్యాంకు వివరాలు చెప్పవద్దని,ఆన్లైన్లో కస్టమర్ కేర్ నెంబర్లు సెర్చ్ చేయవద్దని ,ప్రజలు ఎవరైనా సైబర్ నేరానికి గురైతే వెంటనే ట్రోల్ ఫ్రీ నెంబర్ 1930 కి కాల్ చేయాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. సైబర్ నేరాలకు గురికాకుండా ఉండాలంటే పలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు.లోన్ యాప్ లకు దూరంగా ఉండాలని,కస్టమర్ కేర్ నంబర్లను గూగుల్ లో అస్సలు వెతకవద్దని,ఆయా సంస్థల అధికారిక వెబ్ సైట్ నుంచి మాత్రమే కస్టమర్ కేర్ నంబర్లను పొందాలని సూచించారు.అపరిచిత నంబర్ల నుంచి ఫేస్ బుక్,వాట్సాప్ ద్వారా వచ్చే వీడియో కాల్స్ కు స్పందించవద్దని,లాటరీ ఆఫర్లంటూ వచ్చే మెసేజ్ లను నమ్మవద్దని,అన్ వెరిఫైడ్ యాప్స్, వెబ్ సైట్స్ అందించే ప్రకటనలు నమ్మవద్దని,వారిచ్చే మోసపూరిత ఆఫర్లకు స్పందించి మోసపోవద్దని అన్నారు.సైబర్ నేరాలకు గురి అయితే వెంటనే 1930 నంబర్ కు ఫోన్ చేయాలి.లేదా www.cybercrime.gov.in వెబ్ సైట్లో రిపోర్ట్ చేయాలని అన్నారు.

# గ్రూప్-1 పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు

-ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్షా కేంద్రంలోకి అనుమతి ఉండదు -పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ నుంచి అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేపట్టడం జరిగిందని రామగుండం పోలీస్ కమీషనర్ ఎం.శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ఇక్కడి పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పెద్దపల్లి జిల్లాలోని 14 సెంటర్ లలో 6,098 మంది అభ్యర్థులు, మంచిర్యాల జిల్లాలోని 27 సెంటర్ లలో 9,384 మంది అభ్యర్థులు మొత్తం 41 సెంటర్ లలో 15,482 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని, పరీక్షకు వచ్చే అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా, పట్టణ ప్రధాన రోడ్డులు, చౌరాస్తాలలో సూచిన బోర్డులను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుదని, పరీక్ష కేంద్రం పరిసర ప్రాంతాలలో సభలు, ఊరేగింపులు, ర్యాలీలు లాంటివి నిర్వహించకూడదని, అనవసరంగా గుంపులు గుంపులుగా ఎవ్వరూ పరీక్ష కేంద్రాల పరిసర ప్రాంతాల్లో తిరగడానికి అనుమతి లేదని చెప్పారు. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని,



అభ్యర్థులు బయోమెట్రిక్, వెరీఫికేషన్ సిబ్బందికి సహకరించాలని సీపీ సూచించారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రం లోనికి అనుమతి ఇస్తారని, 10 గంటలకు పరీక్షా కేంద్రం గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక నిమిషం ఆలస్యంగా వచ్చినా పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరగదని తెలిపారు. అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్, మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది సీపీ హెచ్చరించారు.





# మృగశిర కార్తె చేపమందు పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**

మృగశిర కార్తె పురస్కరించుకొని సిరిసిల్లాలో చేప మందు పంపిణీ జరిగింది.ప్రజలు భారీగా తరలివచ్చి చేప మందు వేసుకున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా మృగశిర కార్తెను పురస్కరించుకొని చేప మందు వేసుకున్నారు. సిరిసిల్ల పాత మార్కెట్ లో చేప మందు వేసుకోవడానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. దీంతో మార్కెట్ ప్రాంతం కిక్కిరిసిపోయింది.చేప మందు 200 రూపాయలు పలికింది.మరోవైపు మృగశిర సందర్భంగా చేపలు తినాలి అనే నానుడి ఉండడంతో ప్రజలు చాపల విషయాలు జోరుగా జరిపారు.బొమ్మ చాపలు షాటేజ్ ఉండడంతో రౌలు,పాంప్లెట్ చేపల విక్రయాలు జోరుగా సాగాయి.శనివారం అయినప్పటికీ చాపల కొనుగోలు జోరుగా జరిపారు.

# గంభీరావుపేటలో మార్కెట్ యార్డు లేక అవస్థలు..

- రోడ్డు పైనే క్రయ విక్రయాలు...

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రంలో కూరగాయల క్రయవిక్రయాలకు మార్కెట్ యార్డ్ లేక ప్రజలు రోడ్డుపైనే కూరగాయలు అమ్ముకుంటున్నారు. గతపాలకులు సమీకృత మార్కెట్ యార్డును నిర్మిస్తామని పాత మార్కెట్ యార్డును కూల్చివేశారు. నూతన మార్కెట్ కొరకు నిధులు మంజూరు కాకముందే పాలకుల పదవీకాలం ముగియడంతో మార్కెట్ యార్డును నిర్మించలేదు. అప్పటినుండి రైతులు రోడ్డుపైనే అవస్థలు పడుతూ ఎండకు ఎండుతూ వానకు నానుతూ కూరగాయలను విక్రయిస్తున్నారు. కనీసం మార్కెట్ సమీపంలో మరుగుదొడ్లు కూడా లేకపోవడంతో మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మండల కేంద్రంలో సమీకృత మార్కెట్ యార్డును నిర్మించాలని గ్రామ పురోహితులు పార్థసారథి శర్మ కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్, ఎమ్మెల్యే కేటీఆర్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి లకు పోస్ట్ కార్డు పంపించారు. ఈ కార్యక్రమంలో గుడికాడి బాలయ్య, రాజేష్ గాంధీ రాజ్యలక్ష్మి చిలుకవ్వ తోపాటు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రామోజీకి బిసి సంక్షేమ సంఘం నివాళి

**సూర్య జగిత్యాల అర్బన్**

తెలుగు పత్రికా రంగంలో విప్లవం సృష్టించి, తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్న రామోజీరావు మృతి పట్ల జగిత్యాల జిల్లా బి సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ తెలంగాణ రాష్ట్ర బి సి సంఘం పక్షాన ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసినారు. బి.సి సంఘ సమస్యలను ఎప్పటికప్పుడు వారి వార్తాపత్రిక ద్వారా ప్రజల ముందుంచిన రామోజీరావు అస్తమయం చాలా బాధాకరమైనదని, తెలుగు పత్రికా దిగ్గజం,, పద్మవిభూషణ్ గ్రహీత చెరుకూరి రామోజీరావు మరణం పట్ల తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఆయన మరణం తెలుగు పత్రికా, మీడియా, వ్యాపార రంగాలకు తీరని లోటని అన్నారు. తెలుగు జర్నలిజానికి విశ్వసనీయతను, తెలుగు మీడియా రంగానికి కొత్త పంథాను నేర్పిన ఘనత రామోజీరావు దక్కుతుందని పేర్కొన్నారు. రామోజీరావు తెలుగువారి కీర్తిని దేశ స్థాయిలో చాటిన వ్యక్తిగా కొనియాడారు. రంగం ఏదైనా విలువలకు, విశ్వసనీయతకు పెద్దపీట వేసిన వ్యక్తి రామోజీరావు అన్నారు. పత్రికా నిర్వహణ ఒక సవాల్ అనుకునే పరిస్థితుల్లో ఐదు దశాబ్దాల పాటు టీవీ మీడియా రంగానికి దశాదిశా చూపిన దార్శనికుడు రామోజీరావు అని అన్నారు. అక్షర వీరుడు రామోజీరావు ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడ్ని ప్రార్థిస్తూ... ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, సంయుక్త రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ అలిశెట్టి ఈశ్వరయ్య, బిసి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు కొక్కు గంగాధర్, బి.సి సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షులు తిరుపురం రాంచందర్, బిసి సంక్షేమ సంఘం యూత్ కో-ఆర్డినేటర్ హృషికేష్, తిరుపురం శ్రవణ్ కుమార్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంగ రక్షకుడికి ఆది జన్మదిన శుభాకాంక్షలు

**సూర్య, వేములవాడ**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ నియోజకవర్గం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అంగ రక్షకుడు (గన్ మెన్) ప్రశాంత్ జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేయించి, శాలువాతో సన్మానించి, జన్మదిన శుభాకాంక్షలను ఆది శ్రీనివాస్ ప్రశాంత్‌కు తెలిపారు.

## పట్టింపులకు పోకుండా కేసులను పరిష్కరించుకోండి

### జిల్లా జడ్జి ప్రేమలత

**సూర్య సిరిసిల్ల టౌన్**



ఎన్నో ఏండ్లుగా కోర్టులో పెండింగ్లో ఉన్న కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చుని, తద్వారా డబ్బు- సమయం వృధా కాకుండా ఉంటుందని జిల్లా జడ్జి ఎన్.ప్రేమలత పిలుపునిచ్చారు.సిరిసిల్ల జిల్లా కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్ నిర్వహించారు.జిల్లా జడ్జి ప్రేమలత అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించగా ఎన్నో ఏళ్లుగా కోర్టులో పెండింగ్లో ఉన్న భార్యాభర్తలకు సంబంధించిన కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించారు.నాలుగు జంటలను ఒకటి చేసి వారికి పూల బొకేలను అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా జడ్జి ప్రేమలతో మాట్లాడుతూ చిన్నచిన్న గొడవలకు కోర్టు మెట్లు ఎక్కవద్దని రాజీ మార్గం ద్వారా సమస్యల్ని పరిష్కరించుకోవచ్చుని తద్వారా డబ్బుతో పాటు సమయం వృధా కాకుండా ఉంటుందని అన్నారు.ఎటువంటి కేసులైన రాజమార్గం ద్వారా పరిష్కరించుకుంటే కోర్టు ఫీజులు తిరిగి పొందవచ్చుని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి రాధిక జస్వాల్,జూనియర్ సివిల్ జడ్జి కే సృజన,లోక్ అదాలత్ సభ్యులు చింతోజి భాస్కర్, సూపరిండెంట్ సునీల్కుమార్, ధర్మేందర్,రమేష్, జగన్మోహన్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ ఆర్టీసీ హైర్ బస్ డ్రైవర్‌కు ఆర్థిక సాయం

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ఆర్టీసీ బస్ డిపోలో హైర్ బస్ డ్రైవర్ గా పనిచేస్తున్న పెగడపల్లి మండలం మద్దులపల్లికి చెందిన రాకేష్ ఇటీవల ఇంటి దగ్గర నుండి డ్యూటీకి వచ్చే సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. నిరుపేద కుటుంబానికి చెందినవాడైన రాకేష్ కు ఇతనితో పాటు జగిత్యాల డిపోలో పనిచేస్తున్న హైర్ బస్ డ్రైవర్స్, క్లినర్స్, సెక్యూరిటీ సిబ్బంది, డిపార్ట్మెంట్ డ్రైవర్స్, కండక్టర్స్ అంతా కలిసి తన హాస్పిటల్ ఖర్చులకు రు 45,000 జమ చేశారు. అట్టి డబ్బులను శనివారం రాకేష్ కు అతని ఇంటి వద్ద అందజేశారు. ఆర్టీసీ హైర్ బస్ ప్రెసిడెంట్ మల్లయ్య, రమణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు

## ఐకెపికి మైదానం ఏర్పాటు చేయాలని అడ్లూరికి వినతి

**సూర్య ధర్మపురి:**



మండలంలోని దోనూర్ లో ఐకెపి సెంటర్, మైదానం ఏర్పాటు చేయాలని కోరుతూ దోనూర్ గ్రామానికి చెందిన గ్రామస్తులు,యువత శనివారం ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురి లోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## గోపు ప్రశాంత్‌ను పరామర్శించిన జువ్వాడి

**సూర్య -కోరుట్ల**



కోరుట్ల మండలం యూసుఫ్ నగర్ గ్రామానికి చెందిన గోపు ప్రశాంత్ భార్య గోపు స్వప్న ఇటీవల మృతి చెందగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శనివారం యూసుఫ్ నగర్ గ్రామంలోని మృతురాలి గృహానికి వెళ్లి గోపు ప్రశాంత్ ఇతర కుటుంబ సభ్యులను పరామర్శించారు. కృష్ణారావు వెంట మెట్టుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీపి రెడ్డి అంజిరెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు లింబాద్రి, మాజీ సర్పంచ్ పల్లి తుక్కయ్య, పెంటపర్తి లక్పతి, సురేష్ ,పాశం రాములు తదితరులు ఉన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా భవన నిర్మాణ కార్మికుల యొక్క పెండింగ్ ఫైల్స్ ను వెంటనే క్లియర్ చేయాలని ఏఐటీయూసీ రాజన్న సిరిసిల్ల జిల్లా సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు డిమాండ్ చేశారు. వారు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు ఆక్సిడెంట్ డెత్,సహజ మరణం,పెండ్లి,డెలివరీ సంబంధించిన బెనిఫిట్స్ అందించాలని,పెండింగ్ ఫైల్స్ క్లియర్ చేయాలని కోరారు. అర్హులైన వారికి కొత్త లేబర్ కార్డులను అందించాలని,భవన నిర్మాణ అనుమతితో వసూలు చేస్తున్న సెస్ డబ్బులను,కార్మికులకు ఉపయోగ పడేలా చూడాలని, పనులు చేస్తున్న చోట సేఫ్టీ నిబంధనలు పాటించే విధంగా చూడాలని కార్మికులకు పెండింగులో ఉన్న పాత లేబర్ కార్డులను రెన్యువల్ చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘము జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, ఏఐటీయూసీ నాయకులు నల్ల చంద్రమౌళి, చిలుక లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 9,10తేదీలలో ఉపాధ్యాయుల ధ్రువపత్రాల పరిశీలన

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలోని తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఈనెల 9, 10 తేదీలలో మండల వనరుల కేంద్రం, పెద్దపల్లి నందు నిర్వహించు ధృవ పత్రాల పరిశీలనకు ఉదయం 10 గంటలకు హాజరుకావాలని డీఈవో మాధవి తెలిపారు.ఒరిజినల్ సర్వీసు బుక్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంక్ కార్డు, అపాయింట్మెంట్ ఆర్డర్స్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకొని హాజరు కావాలని తెలియజేశారు.

## తాటి చెట్టుపై నుంచి పడి గీత కార్మికుడుకి గాయాలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్పూర్ మండలం లింగాల గ్రామంలో ఉయ్యాల గంగయ్య గౌడ్ అనే గీత కార్మికుడు వృత్తిలో భాగంగా శనివారం తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదవశాత్తు కాలు జారి కింద పడడం జరిగింది. తీవ్ర గాయాలపాలైన బాధితుడిని తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం 108 వాహనంలో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## దాతల సహకారంతో గత 1139 రోజులుగా అన్నదాన సేవలు

**-శనివారం రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్థులకు అన్నదానం**

**- మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్**

**సూర్య, వేములవాడ టౌన్**



రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ పట్టణానికి చెందిన మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ అధ్వర్యంలో దాతల సహకారంతో గత 1139 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది పేదలకు,అన్నార్థులకు అన్నదానం నిర్వహించడం జరిగిందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు తెలిపారు.శనివారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్,పొలాస రాజేందర్,మహమ్మద్ అబ్దుల్ రఫీక్,చల్లా సత్తయ్య,పాత సంతోష్,నంది సాయికుమార్, గుమ్మడి కుమార్,గొండ ప్రసాద్, పసుల శ్రీనివాస్,సగ్గు రాహుల్, పిట్టల రాజు,నల్ల లక్ష్మి,డాక్టర్ బెజ్జంకి రవీందర్,తాళ్లపల్లి ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ భవిష్యత్తుకు రక్షణ

**సూర్య సిరిసిల్ల టౌన్**



చిన్ననాటి నుండే మార్షల్ ఆర్ట్స్ సంబంధించిన శిక్షణ పొందితే భవిష్యత్తులో తమను తాము రక్షించుకోవచ్చుని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్ అన్నారు.సిరిసిల్ల సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ లో స్పార్క్ కుంగుపు అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఇటీవలే కరాటేలో శిక్షణ పొందిన విద్యార్థులకు బెల్టుల ప్రధానం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చొప్పదండి ప్రకాష్, ప్రముఖ వైద్యురాలు మంజూష హాజరయ్యారు. శిక్షణ పొందిన విద్యార్థిని విద్యార్థులకు బెల్టులను ప్రదానం చేశారు. అనంతరం వారి విన్యాసాలు అందరిని ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా చొప్పదండి ప్రకాష్ మాట్లాడుతూ చిన్ననాటి నుండి కరాటే లాంటి మార్షల్ ఆర్ట్స్ నేర్చుకుంటే భవిష్యత్తులో తమకు తాము రక్షించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.మరోవైపు శరీర దారుఢ్యత పెరుగుతుందని తెలిపారు.సిరిసిల్ల పట్టణ విద్యార్థులు నేషనల్ లెవెల్ లో పథకాలు సాధించడం అభినందనీయమని ప్రకాష్ అన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే ఇన్స్ట్రక్టర్ శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యెల్లె లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి మ్యాన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి చల్మెడ పరామర్శ

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం కేంద్రానికి చెందిన కొలకాని నవీన్ అనేయువకుడు ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడు.ఈ విషయం తెలుసు కున్న బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య, నాయకులు అరె మహేందర్, శివతేజరావు, యాస రాజం, ముడారి శ్రీనివాస్, కొలకాని నాగరాజు, పాక సత్తయ్య, చెక్కపెల్లి చంద్రయ్య, రాజం, వెంకటేష్, రంజిత్, నజీర్, వినయ్, అనిల్, బాబు తదితరులు ఉన్నారు.